ఘనంగా శ్రీకృష్ణాష్టమి

• వేషధారణలతో అలరించిన చిన్నారులు

గద్వాలటౌన్, ఆగస్టు 26 : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధాన వైష్ణవ ఆలయాల్లో అష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ పాఠశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఎంతగానో అలరించారు. ఆనందోత్సవాల మధ్య చిన్నారులు ఉట్టి కొట్టే సంబురాల్లో మునిగితేలారు. అలాగే యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆత్మకూరులో ఉట్టి కొడుతున్న యువకుడు

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, ఆగస్టు 26 : జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల, ఢిల్లీ వరల్డ్ స్కూల్, బ్లాసమ్స్, నారాయణ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో పండుగ వాతావరణం నెలకొన్నది. శిశుమందిర్ పాఠశాలలో చిన్నారులతో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, ఆగస్టు 26 : మండలకేంద్రంతోపాటు గోప్లాపూర్, కేతేపల్లి, దవాజీపల్లి గ్రామాల్లో యువకులు సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆడిపాడారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఆగస్టు 26 : మండలంలోని తక్కశిల గ్రామంలో ఆచార్య ప్రభోదానంద శిష్యబృందం ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పెబ్బేరులో శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు

పెబ్బేరు, ఆగస్టు 26 : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో శ్రీకృష్ణ భగవానుడి విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, హుజూర్, రంగస్వామి, సమత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అయిజ : గోపాలుడి వేషధారణలో చిన్నారులు

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఆగస్టు 26 : మండలంలోని మద్దిగట్లలో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రాఘవేందర్, యాదవ సంఘం నేతలు తిరుపతయ్య, నాగన్న, గొల్ల రాములు, కృష్ణ, నాగేశ్, రాము, రామచంద్రగౌడ్, ప్రబోధ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయిజ మున్సిపాలిటీలో..

అయిజ, ఆగస్టు 26 : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మున్సిపాలిటీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని ఉప్పల గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అలాగే పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో రాధాకృష్ణులు, గోపికల వేషధారణల్లో అలరించారు. ఉట్టి కొడుతూ.. పిల్లన గ్రోవి ఊదుతూ చిన్నారులు, విద్యార్థులు సందడి చేశారు.

అయిజ మండలంలో..

అయిజరూరల్, ఆగస్టు 26 : మండలంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఎక్లాస్‌పురం, ఈడిగోని పల్లి, బింగిదొడ్డి, వేణిసోంపురం, చిన్నతాండ్రపాడు తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఎక్లాస్‌పురంలో ప్రభోదసేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసిన కృష్ణుడి విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్ర నిర్వహించారు.

రాజోళి మండలంలో..

రాజోళి, ఆగస్టు 26 : రాజోళిలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో అలంకరించి ఉత్సవాలు నిర్వహించారు. అదే విధంగా ప్రజలు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, ఆగస్టు 26: మండలంలో అన్ని గ్రామాల్లో శ్రీకృష్ణజన్మాష్టమి పురస్కరించుకొని ఆలయాల వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు కేశవస్వామి ఆలయం వద్ద ఉట్టి మహోత్సవాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ దంపతులు, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. సరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలతో అలరించారు. అంతకుముందు వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి స్వామివారి పల్లకీసేవను ఊరేగింపుగా కేశవస్వామి ఆలయానికి తీసుకొచ్చారు. గోపాలకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య నేతృత్వంలో ఉట్టి మహోత్సవ వేడుక నిర్వహించారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, ఆగస్టు 26: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయ, శ్రీకృష్ణుడి విగ్రహాలకు పంచామృత అభిషేకాలు అష్టోత్తర నామాలతో విశిష్ట పూజలు నిర్వహించారు. న్యూ సక్సెస్ ప్రైవేట్ స్కూల్‌కు చెందిన చిన్నారులు ఆట, పాటలతో అలరించారు. యాదవ యువకులు ఉట్ల సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కరు ణాకర్, యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గద్వాలలో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో అలరించిన అంగన్‌వాడీ చిన్నారులు

పెబ్బేరులో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, ఆగస్టు 26 : మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించా రు. యువకులు ఉత్సాహంగా ఉట్లు కొట్టారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. అదే విధంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.

కృష్ణస్వామి ఉత్సవాలు ప్రారంభం

మల్దకల్, ఆగస్టు 26 : మండలంలోని సద్దలోనిపల్లిలో కృష్ణ స్వామి ఉత్సవాలు ఆలయ అర్చకులు క్రిష్ణయ్యాచారి, పాండుస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బిందె సేవ, పంచామృతాభిషేకంతో ప్రారంభమయ్యాయి. రాత్రి 12:05 గంటలకు శ్రీ కృష్ణ జననం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వయంభూగా వెలిసిన శ్రీ కృష్ణస్వామి ఉత్సవాలు సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ రామ కృష్ణ, కార్యనిర్వహణ అధికారి పురేందర్‌కుమార్ తెలిపారు.

సద్దలోనిపల్లిలో కృష్ణస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

• అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, ఆగస్టు 26 : ప్రమాదవశాత్తు మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మున్సిపాలిటీలో ఆదివారం సాయంత్రం విద్యుత్ స్తంభం విరిగిపడి మహేశ్ అనే బాలుడు మృతి చెందిన విషయం విధితమే. సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. బాలుడు మృతికి కారణమైన విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. మరోసారి ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు నారాయణరెడ్డి, సుదర్శన్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, రుక్కు, ఇంతియాజ్ అలీ ఉన్నారు.

వేతనాలు ఇప్పించాలి

మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నెలనెలా వేతనాలు ఇప్పించాలని, అలాగే పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని సోమవారం ఎమ్మెల్యే విజయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రి జూపల్లికి సన్మానం

పాన్‌గల్,ఆగస్టు 26: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని డీసీసీబీ చైర్మన్ ఎంపిక విషయంలో కీలకంగా వ్యవహరించిన ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు. సింగిల్‌విండో సహకార సొసైటీలను బలోపేతం చేయడం తోపాటు రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందుబాటులో ఉంచి మెరుగైన సేవలందించాలని డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి మంత్రి జూపల్లి , ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు.

ప్రమాదకరంగా రైల్వే అండర్‌పాస్‌లు

• వాహనచోదకులు, ప్రజల ఇబ్బందులు

ఇటిక్యాల, ఆగస్టు 26 : గ్రామీణ రహదారులకు రైల్వేట్రాక్ అనుసంధానంగా ఉన్నచోట రైళ్లు వచ్చినప్పుడు సిగ్నల్ వ్య వస్థ కారణంగా ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని నిర్మించిన రైల్వే అండర్‌పాస్‌లు వర్షాకాలంలో నీ రు నిలిచి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఉమ్మడి మండలంలోని ఇటిక్యాల -చాగాపురం, ఇటిక్యాల-ఉదండాపురం, వల్లూర్, వేముల, పెద్దదిన్నె గోపల్‌దిన్నె గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాల్లో ఉన్న రైల్వేట్రాక్ కింద అండర్‌పాస్‌లు నిర్మించారు. అండర్‌పాస్‌లు నిర్మించినపుడు వాటిపై వచ్చి చేరే వర్షపు నీరు నిల్వ ఉండకుండా చేయాల్సిన నిర్మాణ ఏర్పాట్లను సరిగ్గా చేపట్టకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు అండర్‌పాస్‌ల చెంత నీరు ఎక్కువగా నిలవడంతో వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టూవీలర్‌పై ప్రయాణించే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉందనే చెప్పవచ్చు. రెండు రోజుల కిం దట ఇటిక్యాల-చాగాపురం వెళ్లే దారిలో ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న కారు అండర్‌పాస్‌లో నిలిచి ఉన్న నీటిలో మునిగి ఆగిపోయింది. దీంతో అప్రమత్తమైన వారు ఎలాగోఅలా కారు డోర్లు తెరుచుకొని ప్రమాదం నుంచి బయటపడ్డారు. వర్షాకాలంలో వాహనదారులు ఈ అండర్‌పాస్‌ల గుండా ప్రయాణించాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని రైల్వే అధికారులు స్పందించి అండర్ పాస్‌లలో వర్షపునీరు నిల్వకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


చాగాపురం వెళ్లేదారిలో ఉన్న రైల్వే అండర్‌పాస్‌లో నిలిచిన నీటిలో ఆగిపోయిన కారు(ఫైల్)

హైలెవల్ వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలి

అయిజ పట్టణంలోని పెద్దవాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులను పరిశీలిస్తున్న సీఈ మోహన్‌నాయక్

• ఆర్‌అండ్‌బీ సీఈ మోహన్‌నాయక్

అయిజ, ఆగస్టు 26 : అయిజ పట్టణం లోని పెద్దవాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ సీఈ మోహన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని హైలెవల్ వంతెన పనులను ఎస్‌ఈ నర్సింగంతో కలిసి పరిశీలించారు. రూ.5.70 కోట్ల వ్యయంతో హైలెవల్ వంతెన పనులకు గతేడాది జూలై 19న శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని నాలుగు లైన్లతో వంతెన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టామని సీఈ తెలిపారు. అప్రోచ్ రోడ్డును బీటీగా మార్చే పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. అయిజ - పులికల్ రోడ్డు తోపాటు అయిజ - గద్వాల, అలంపూర్ - బళ్లెర అంతర్రాష్ట్ర రహదారులను వేగిరంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఈఈ ప్రగతి, డీఈఈ కిరణ్, ఏఈఈ మహేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి|| 7780483434.
NT-332573

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

గద్వాల అర్బన్, ఆగస్టు 26 : షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించిన ఘటన సోమవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం ..జిల్లా కేంద్రంలోని మొహిన్‌మొల్లా కాలనీలోని మన్సూర్ ఇంట్లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న గద్వాల టౌన్ ఎస్సై శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో ఆస్తి నష్టం ఎంత జరిగిందో అన్న విషయాలు తెలియాల్సి ఉందని వివరించారు.

యువకుడిపై దాడి కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 26 : యువకుడిపై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్వాతి తెలిపారు. ఆమె కథనం ప్రకారం కోదండాపూర్ పీఎస్ పరిధిలోని సాసనూలు గ్రామానికి చెందిన చాకలి భరత్‌కుమార్(20) తన ఇంటి వెనుకాల ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన గంగన్న, ఈదన్న, పుణ్యవతి, పద్మారెడ్డి భరత్‌కుమార్‌ను తిట్టి అతడిపై అకారణంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో భరత్‌కుమార్‌కు రక్తగాయాలు కాగా తండ్రి మల్లేశ్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కూలిన మిద్దె : తప్పిన ప్రమాదం

వడ్డేపల్లి, ఆగస్టు 26 : ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు జిల్లెడదిన్నె గ్రామానికి చెందిన ఈడిగ జయలక్ష్మికి చెందిన మట్టిమిద్దె ఆదివారం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. జయలక్ష్మి భర్త రామన్‌గౌడ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని, వీరికి కూతురు, కుమారుడు ఉన్నారని , ప్రభుత్వం ఇంటిని నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అలంపూర్, ఆగస్టు 26 : మినీ టాక్సీలు, ఆటోలు ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో సోమవారం అలంపూర్ సీఐ రవిబాబు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలపై కేసు నమోదు చేశారు. అనంతరం కర్నూల్ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పరిసర ప్రాంతాలకు వ్యవసాయ కూలీలతో వచ్చే ఆటోలను గుర్తించి కూలీలు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉండవల్లి ఏఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది హుస్సేన్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న కౌన్సిలర్ భర్త

గద్వాల అర్బన్, ఆగస్టు 26 : జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో 15వ వార్డు కౌన్సిలర్ బంగి ప్రియాంక భర్త సుదర్శన్‌కు ఆదివారం మొబైల్ ఫోన్ దొరికింది. ఫోన్‌నెంబర్ సాయంతో భూత్పూర్ మండలానికి చెందిన మహిళ ఫోన్‌గా గుర్తించి సోమవారం జిల్లా కేంద్రంలో ఆమెకు అందజేసి నిజాయితీ చాటుకున్నాడు.

శ్రీకృతి కుటుంబానికి పరామర్శ

అయిజ, ఆగస్టు 26 : అయిజ పట్టణంలో గుడిసె గోడ కూలి మృతి చెందిన శ్రీకృతి కుటుంబ సభ్యులను రాష్ట్ర రజక సంఘం నాయకులు పరామర్శించారు. సోమవారం పట్టణంలోని కొత్తపేట కాలనీలోని శ్రీకృతి ఇంటికి వెళ్లి తల్లి రేవతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి పరిహారం అందించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర నాయకుడు గోపి తెలిపారు. తాసీల్దార్ జ్యోతితో ఫోన్‌లో మాట్లాడుతూ శ్రీకృతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన పరిహారం సత్వరమే అందించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో శివన్న, బండలయ్య, నర్సింహులు, నాగేశ్, తిమ్మప్ప, తిరుమలేశ్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే

క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

గద్వాల,ఆగస్టు 26 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణస్టేట్ అథ్లెటిక్స్ అసోషియేషన్ మెదక్‌లో నిర్వహించిన స్టేట్ మీట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. మెదక్‌లో నిర్వహించిన స్టేట్ అథ్లెటిక్ మీట్‌లో జయలక్ష్మి 800మీటర్లు(గోల్డ్‌మెడల్), గణేశ్ జావెలిన్‌త్రోలో సిల్వర్‌మెడల్, ట్రిపుల్‌జైజ్ (3కిలోమీటర్లు)బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిని ఎమ్మెల్యే సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య, సతీశ్, నగేశ్, రఘు, బీసన్న, అశోక్, వెంకట్రాములు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన నర్సింహులు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన కాశింబేగంకు ప్రభుత్వం నుంచి మంజూరైన షాదీముబారక్ రూ.1,01,116 విలువ గల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు గోవిందు, భీమరాయుడు, రంగారెడ్డి పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 26 : గ్రామీణ ప్రాంతాల్లో పాత ఇండ్లు, స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డాక్యుమెంటరీ అండ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ జహంగీర్, బండారు కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని డాక్యుమెంటరీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తాతల కాలంలో కట్టిన ఇండ్లు ఇప్పుడు అన్నదమ్ములు భాగ పరిష్కారం చేసుకొని రిజిస్ట్రేషన్‌కు రావాలంటే ఎలాంటి పాత లింక్ డాక్యుమెంట్ ఉండవని, వాటికి ఇంటి పర్మిషన్ కూడా ఉండదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల మేరకు లింక్ డాక్యుమెంట్ , రిజిస్ట్రేషన్ తప్పనిసరి ఇలాంటి సందర్భంలో రిజిస్ట్రేషన్ చేయడం కష్టసాధ్యమమతుందన్నారు. గ్రామాల్లో పంచాయతీలో అసెస్మెంట్ ఉంటుంది అందుకని స్థలాన్ని మాత్రమే గ్రామ కార్యదర్శులు ధ్రువీకరిస్తున్నారు. వారు ఇంటి ఎదుట గల స్థలం అలాగే ఇంటి పక్కన ఉన్న దొడ్డి స్థలం ఇలాంటివి గుర్తించకపోవడం వల్ల ఈ స్థలాలు రిజిస్ట్రేషన్లు కాక ప్రజలు నానా తంటాలు పడుతున్నారన్నారు. పూర్వికులు సంపాదించిన ఆస్తులు అన్నదమ్ములు పంచు కోవడానికి , కూతుళ్లకు పెళ్లిలో ఇచ్చిన స్థలాలు రిజిస్ట్రేషన్ చేసే విషయంలో చాలా గొడవలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను సళీకరణ విధానాలను తేవాలన్నారు. గ్రామ పంచాయతీ అయితే ఈ పంచాయతీ వెబ్‌సైట్‌లో పాత ఇండ్ల నిర్మాణాలకు ఎక్స్పెటెడ్ హౌజ్ పర్మిషన్ ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో అయితే సీఎండీఏ సైట్‌లో ఎక్స్పెటెడ్ హౌస్ పర్మిషన్ అని ప్రత్యేక నియమ నిబంధనలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.

మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి

అమరచింత, ఆగస్టు 26 : కుష్టురోగులను అక్కున చేర్చుకొని వారికి సేవలు చేసిన మానవతా మూర్తి మదర్‌థెరిస్సాను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ కల్లుగీతా డిపార్ట్‌మెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కేశం నాగరాజు గౌడ్ సూచించారు. మండలకేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా సోమవారం ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నవోదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో పాల్గొని పేదలకు దుస్తులతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై సురేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, అజయ్, ప్రభుదాస్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్, శ్యాంసన్ ఉన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, ఆగస్టు 26 : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను సోమవారం ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజారాంప్రకాశ్ కవి పండితుడు గిరిరాజాచారి, వ్యాఖ్యత డాక్టర్ నాయకంటి నర్సింహశర్మ, ప్రజా సంఘాల నాయకులు దేవన్న, బాలేమియా, వెంకటస్వామి, క్రాంతి కుమార్, ఉపాధ్యాయ సంఘాల నేతలు వెంకటేశ్, రాంబాబు, కృష్ణయ్య, సతీశ్ ఉన్నారు.

షేక్షావలి దర్గా ఉర్సు వేడుకలు

ఖిల్లాఘణపురం, ఆగస్టు 26: మండలంలోని తిరుమలాయపల్లిలో షేక్షావలి వద్ద ఉర్సు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఎస్సై శ్రీహరి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

సమగ్ర చట్టం తీసుకురావాలి

కొత్తకోట, ఆగస్టు 26 : వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. కూలీల సమాచార సేకరణలో వెల్టూరు, గట్లఖానాపూర్, వీరాయిపల్లి, దొడగుంటపల్లి, పాలెం, కొత్తకోట, పెద్దమందడి, శివారుల్లో వ్యవసాయ కూలీల దగ్గరకు వెళ్లి సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, ఆగస్టు 26 : వ్యవసాయ కూలీలకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి రూ.12వేల జీవన భృతిని అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ కూలీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో నర్సింహ, బాల చంద్రయ్య, నాగన్న, వెంకటయ్య, కృష్ణమ్మ, నర్సింహ, మనెమ్మ, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

అందరూ సహకరించాలి

గోపాల్‌పేట, ఆగస్టు 26 : గణేశ్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని ఎస్సై రాము అన్నారు. సోమవారం రేవల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులతో స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మట్టి గణేశ్ విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

అమరచింత, ఆగస్టు 26 : నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సురేశ్ అన్నారు. మండలంలోని ధర్మాపూర్‌లో గ్రామస్తులందరూ కలిసిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.లక్షా యాభై వేలను పోగు చేశారు. సోమవారం ఎస్సై సురేశ్ చేతుల మీదుగా సీసీ కెమెరాల ఏర్పాటుకు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఎదుట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జమ్ములు, శ్రీనివాసులు, మాసన్న, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కొత్తకోట, ఆగస్టు 26 : పట్టణ కేంద్రానికి చెందిన నలుగురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. 27 మంది బాధితులకు మంజూరైన చెక్కులను వారి ఇండ్లకు వెళ్లి ఇవ్వాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశించడంతో కాంగ్రెస్ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు , మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, బోయేజ్, పిజెబాబు, శ్రీనివాస్‌రెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, సలీంఖాన్, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, లక్ష్మయ్యయాదవ్, రంగారెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, వెంకటేశ్, సుభాష్, కృష్ణారెడ్డి, లతీఫ్, మోహన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సాయిలుయాదవ్, మతిన్, సాయిరాం, కరాటే శ్రీను, రాజు ఉన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం

కొత్తకోట, ఆగస్టు 26 : పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశం కోసం కొత్తకోటలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఈనెల 28వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు స్పాట్ అడ్మిషన్లు ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో ఎస్సీ-4, ఎస్టీ-2, ఎస్సీ(సీ)-1, బీసీఈ(మైనార్టీ)1, ఓసీ-1, బైపీసీ కోర్సులో ఓసీ-1 ఎస్సీ-2, మైనార్టీ-1 అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అడ్మిషన్స్ కోసం హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా ఒరిజనల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్ల జిరాక్స్ తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు కోసం 7995010630 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

బండార్‌నగర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం

వనపర్తి టౌన్, ఆగస్టు 26 : వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్‌నగర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా హెల్త్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాల్లోని తొట్లలోని నీటిని పారబోశారు. అలాగే దోమల నివారణ రసాయనాన్ని పిచికారీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ , అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే

కొత్తకోట,ఆగస్టు26: పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి పక్కనే ఉన్న టెక్కలయ్య దర్గాను సోమవారం రాత్రి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మేస్త్రీ శ్రీను, వేముల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, తాహేర్, లతీఫ్, మిషేక్ ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠపై చర్చ

అయిజ, ఆగస్టు 26 : పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రోడ్డు విస్తరణ, హైలెవల్ వంతెన కారణంగా దిగువకు చేరుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేయాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దేవన్నను అఖిలపక్ష కమిటీ నాయకులు, దళిత సంఘాల నాయకులు కలిసి విగ్రహ ఏర్పాటుపై చర్చించారు. సాధ్యమైనంత త్వరగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరారు.